RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 గురువారం25 జులై2024

Digital Edition

## రాష్ట్రానికి అన్యాయాన్ని నిరసిస్తూ అసెంబ్లీ తీర్మానం



**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**

తెలంగాణకు న్యాయం జరిగేలా బడ్జెట్ లో సవరణలు చేయాలని విజ్ఞప్తి బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల ప్రదర్శించిన వివక్షను నిరసిస్తూ శాసనసభ తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. కేంద్ర బడ్జెట్ లో అవసరమైన మేరకు సవరణలు చేయాలని శాసనసభ కోరింది."డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశం అన్ని రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల సమీకృత సమ్మిళిత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం బాధ్యత. ఈ ఫెడరల్ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు వివక్ష జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇదే ధోరణి కొనసాగించింది.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవటం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారు, మరియు రాష్ట్ర మంత్రులు పలు దఫాలుగా ప్రధాన మంత్రిని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరటంతో పాటు చట్ట ప్రకారం రావాల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేక సార్లు అభ్యర్థనలు అందించారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల పూర్తిగా వివక్ష చూపించింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోంది.ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్ కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తుంది."

## అసెంబ్లీ వేదికగా మాటల యుద్ధం..



**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**

కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు అంశంపై వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ చర్చ కొనసాగింది. ఈ చర్చలో భాగంగా సీఎం రేవంత్? రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై తీవ్రంగా చర్చ సాగుతోంది. రాష్ట్రానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అసెంబ్లీలో ముక్తకంఠంతో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముఖ్యంగా సీఎం రేవంత్?రెడ్డి, కేటీఆర్ మధ్య కాసేపు మాటల యుద్ధం నడిచింది.కేటీఆర్?పై సీఎం రేవంత్? గరం.. కేంద్ర బడ్జెట్?లో నిధుల కేటాయింపుపై సీఎం రేవంత్? మాట్లాడుతూ, కేటీఆర్ అవగాహనారాహిత్యంతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం రేవంత్?రెడ్డి ప్రశ్నించారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ "మాకు జవాబు చెప్పండి చాలు, మీకు కేసీఆర్ అక్కర్లేదు" అని అనడంతో రేవంత్?రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తండ్రి పేరు చెప్పుకొని తాను మంత్రిని కాలేదని, కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యాను అన్నారు. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని, అంతకంటే దారుణమని ఆయన ఎద్దేవా చేశారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ, రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చునని బదులిచ్చారు. దీనికి రేవంత్ రెడ్డి మళ్లీ కౌంటర్ ఇస్తూ, పేమెంట్ కోటాలో సీఎంను కాలేదని, మొన్న బీఆర్ఎస్ నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారని ఆరోపించారు. మేం ఏం మాట్లాడాలో కూడా మీరే చెబితే ఎట్లా..? కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చాలా సాధించామని కేటీఆర్ తెలిపారు. దిల్లీతత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడిందని పేర్కొన్నారు. తెలంగాణ హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతామన్నారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడామని, మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసినట్లు వ్యాఖ్యానించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బందని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చిన్న వయస్సులోనే సీఎం అయ్యారని, చిన్న వయస్సులోనే సీఎం అయినందుకు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఏం మాట్లాడాలో కూడా మీరే చెబితే ఎట్లా అని ప్రశ్నించారు. శాసించి సాధించుకోవాలని, యాచిస్తే ఏమీ రాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేంద్రం వివక్షను ఎండగట్టడంలో తాము సహకరిస్తామని కేటీఆర్ తెలిపారు. కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశామన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**



ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వంలో విపక్ష పార్టీ నేతలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఢిల్లీ జంతర్ మంతర్లో ధర్నా సందర్భంగా వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో వైఎస్ జగన్.. ఏపీలో వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేతలపైనే దాడి చేశారు. మాజీ ఎంపీ, దళిత నేత రెడ్డప్ప ఇంటిపై దాడికి పాల్పడ్డారు. రెడ్డప్ప ఇంటిపై దాడి చేసి కార్లను ధ్వంసం చేశారు. ఏపీలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఏపీలో లోకేష్ రెడ్ బుక్ హెూర్డింగ్స్ పెట్టారు. పోలీసులు రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుచుకుంటున్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతికార చర్యలను ప్రోత్సహించలేదు. ఏకంగా మా పార్టీ ఎంపీ, మాజీ ఎంపీపైనే దాడి చేశారు. దాడులు చేసి, తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడంతో పాటు, చట్టం ముందు అందరూ సమానులే అన్న స్ఫూర్తికి కూడా విఘాతం కలుగుతున్న నేపథ్యంలో ఇక్కడ మీడియా ముందుకు రావాల్సి వస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 45 రోజుల్లోనే 35 రాజకీయ హత్యలు జరిగాయి. వందల ధ్వంసం చేశారు



### జాతీయ పార్టీల నేతల సంఘీభావం

ఏపీలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనపై ఢిల్లీవేదికగా చేపట్టిన వైఎస్సార్సీపీ నిరసన ముగిసింది. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులంతా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టారు. వైఎస్సార్సీపీ ధర్నాకు జాతీయ పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు.సమాజ్వాదీ పార్టీ, టీఎంసీ, ఆమ్ ఆద్మీ పార్టీ, ఉద్ధవ్ శివసేన, అన్నాడీఎంకే, జేఎంఎం, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, వీసీకే పార్టీలు మద్దతు తెలిపాయి. ఏపీలో విధ్వంసాలపై ప్రతి ఒక్కరూ గళం విప్పాలని వైఎస్ జగన్ అన్నారు. ఏపీలో దాడులను ముక్తకంఠంతో ఖండించారని.. సంఘీభావం తెలిపిన జాతీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు అసెంబ్లీకి కేసీఆర్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ప్రతిపక్షనేత హెూదాలో గురువారం(జులై 25) తొలిసారి అసెంబ్లీకి రానున్నారు. గురువారం తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణభవన్లో నిర్వహించిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీకి కేసీఆర్ అధ్యక్షత వహించారు. ఈ భేటీలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతురుణమాఫీ సహా పలు అంశాలపై పోరాడాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.కాగా, గతేడాది డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తొలి అసెంబ్లీ సెషన్కు కేసీఆర్ హాజరవలేదు.



## పురుడు పోసిన ఎమ్మెల్యే



**మన సాక్షి గొంతుక డెస్క్:**

భద్రాచలం ప్రభుత్వ ఏరియాఆసుపత్రిలో ఇద్దరు గర్భిణులకు అత్యవసరంగా సిజేరియన్చేయాల్సి రావటంతో నేనున్నానంటూ రంగంలోకి దిగిపురుడు పోశారు. వైద్యుడైన స్థానిక ఎమ్మెల్యే తెల్లంవెంకట్రావు. గోదావరి వరద ఉద్ధృతితో ఏజెన్సీ ప్రాంతంలోజనజీవనం స్తంభించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోసహాయక చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం..నిండు గర్భిణులను ముందస్తుగానే భద్రాచలం ఏరియాఆసుపత్రికి తరలించింది. ఇక్కడ అయిదుగురు సర్జన్లుఉండాలి. ఇటీవల నలుగురు బదిలీ అయ్యారు. ఉన్నఒక్క సర్జన్ (ఆసుపత్రి సూపరింటెండెంట్) కోర్టు పనిపైవెళ్లారు. మంగళవారం ఆసుపత్రిలోని గర్భిణుల్లో ఇద్దరిపురిటి నొప్పులు రాగా.. సిజేరియన్ చేయాల్సి రావడంతోమిగతా వైద్యులు, సిబ్బంది కంగారుపడ్డారు. వేరేచోటుకుతరలించాలన్నా సాధ్యం కాలేదు. దీంతో శస్త్రచికిత్సలనిపుణుడైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఆసుపత్రివర్గాలు సమాచారాన్ని చేరవేశాయి. వరద సహాయకచర్యల్లో ఉన్న ఆయన.. హుటాహుటిన ఆసుపత్రికిచేరుకొని గర్భిణులిద్దరికీ సిజేరియన్ చేశారు.దుమ్ముగూడెం మండలం డబ్ల్యూరేగుబల్లికి చెందినభీమనబోయిన స్వప్న రెండో కాన్పులో మగబిడ్డకుజన్మనిచ్చింది.

## ఇంటింటికీ జ్వర సర్వే

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**



సీజనల్ వ్యాధుల నివారణకుకట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆ శాఖఅధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖల సిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే నిర్వహించాలని మంత్రి సూచించారు. మలేరియా, డెంగీలను నివారించడంతోపాటు అవసరమైన వారికి చికిత్స అందించడానికి సర్వే దోహదపడుతుందని దీనికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వేలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్(మేల్), మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్లు పాల్గొననున్నారు. జ్వర బాధితులకు సమీపంలోని పీహెచ్సీ లేదా సీహెచ్సీలో వైద్యం అందిచనున్నారు. సమస్య తీవ్రంగా ఉన్నవారిని సమీపంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు లేదా బోధనాసుపత్రులకు తరలించనున్నారు. బుధ, శనివారం మినహా మిగిలిన అన్ని రోజుల్లో జ్వర సర్వే చేపట్టనున్నారు. ఒక్కొక్కరు రోజుకు 50 ఇళ్లలో సర్వే చేయనున్నారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు

## మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కుట్ర) జన్మదిన వేడుక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రామాంతపూర్ డివిజన్ మెయిన్ రోడ్ హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఈ రొజు ఉదయం.10:00 గంటలకు,మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు అద్వర్యం లో బిఆర్ఎస్ నాయకుల మద్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మీసాల సంపత్ రావు ,శంకర్ అన్న , రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు , సురం శంకర్ ,చాంద్ పాషా ,తుట్ బాలకృష్ణ రాయుడు, నరసింహ,డాన్ శ్రీను ,దయాకర్ రెడ్డి ,ఆలే రమేష్ ,మనీష్ ,మద్దురి శ్రీనివాస్ ,రాయపాటి శ్రీనివాస్ రెడ్డి ,మహేందర్ ,సాగర్ ,సమీర్ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ,సంధ్య అక్క ,కుర్న లక్ష్మీబాయి,రామచంద్ర చారి ,మోహన్,చేగురి శ్రీను ,టోనీ , ఫయాజ్ ,మల్లికార్జున్ ,వెంకటరమణ ,రవి ,ఆపిల్ శ్రీనివాస్ ,నవీన్ తదితరులు పాల్గోన్నారు .....





# బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

జులై 24 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు మండల పరిధిలోని లింగారాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాన వచ్చిందంటే చాలు రోడ్డు మొత్తం బురుదమయం అని నడుచుకుంటూ పోలేము బండిని కూడా నడుపలేము అని హైవే రోడ్డు ఎక్కాలంటే చాలా కష్టంగా ఉందని ఎన్ హెచ్ 930 రోడ్డు కి ఆరు పర్లాంగుల దూరం ఉంది అన్నారు,గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజల బాధలు అర్థం చేసుకొని వెంటనే రోడ్డు వేయించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి విజ్ఞప్తి చేశారు,



# మృతురాలు కుటుంబానికి ఆర్థిక చేయూత

జులై 24 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నరసింహ,రాములు,లక్ష్మణ్,స్వామి తల్లి పిచ్చమ్మ మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మృతురాలు పసుల పిచ్చమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది.అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగొజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న,ముదిరాజు సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు,నాయకులు కట్టేకొల హన్మంతు,రంగ స్వామి,రంగ శ్రీను,నోముల యాదగిరి,దొంతరబోయిన భాస్కర్,ఉగ్గె నరేష్,కోరే మల్లేశం,తవిటి హరినాదం,ఎండి జహంగీర్,డబ్బేటి రాములు,తవిటీ అచ్చయ్య,బూడిద శేఖర్,గట్టు శేఖర్,తవిటి రాజు,గుండెగాని కిరణ్,తొండల అనిల్,రాచమల్ల ప్రసాద్,లోడి మహేష్,వనం నగేష్,గుర్రాల శ్రీను,తవిటి శంకరయ్య,కప్ప సత్తయ్య,భరత్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

జులై 24 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో వికలాంగుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని,ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కోరారు,వికలాంగులపై చాలా దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చి వికలాంగులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు,





# ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న మాజీ సర్పంచ్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద, తంగళ్ళపల్లి స్వర్ణలత అనారోగ్యంతో బాధపడుతూ బుదవారం ఉదయం మరణించగా ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,కు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే స్పందించిన ఆయన మృతురాలి కుటుంబాన్ని పరమర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, అనంతరం ఆ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మా చారి, ప్రధాకార్యదర్శి కర్రే నరేష్,పంబాల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలన్నపల్లి అంజయ్య, కంటెమ్ కరుణాకర్,అఖిల్ మాల,అభి వర్మ, నర్సింగ శివ కుమార్,గణేష్,వివేచన్,సన్నీ,రవి ప్రసాద్, విశ్వ బ్రమ్మన్న సంఘం నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

మన సాక్షీ గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్,మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,ఆధ్వర్యంలో కేక్ కట్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ , మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్ , నాయకులు పందిపల్లి సిద్దిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి , బొమ్మెన సందీప్ గౌడ్ , ఎండి జావిద్ , బోడిగం గోవర్ధన్ రెడ్డి ,కవ్వం కర్ణకర్ రెడ్డి , ఎండి కైసర్ , వడ్డేపల్లి యకం రెడ్డి , మార్క బిక్షపతి , ఎండి మున్నాభాయ్ , నరసింహ చారి , గుర్రాల అనిల్ రెడ్డి , బొడిగం శ్రీపాల్ రెడ్డి , కక్కర్ల విజయ్, కవ్వం దిలీప్ రెడ్డి , జిల్లెల్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

### కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యులు

## నిరుపేద క్యాన్సర్ పేషెంట్ కి ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/రామగుండం:



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్లహరీష్ రెడ్డి పిలుపు మేరకు ఫౌండేషన్ రామగుండం టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే గత 15 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 42 వ డివిజన్ కి చెందిన గూడూరి సుశీల అనే మహిళకు వైద్య ఖర్చులు నిమిత్తం 10000 ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ సందర్భంగా వి.హెచ్. ఆర్ ఫౌండేషన్ రామగుండం నియోజకవర్గ నిర్వాహకులు మాట్లాడుతూ ఫౌండేషన్ రక్తదానం చేయడానికి ఎప్పుడు ముందుంటుందని, ప్రజలందరూ కూడా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు,అలాగే అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ మహిళలకు రక్తాన్ని అందించడంలో తమ వంతు సాయాన్ని అందించాలని,స్వచ్ఛందంగా ఇతరుల కోసం చేసే ఈ మంచి కార్యక్రమానికి అందరు సహకారం అందించాలని వారు కోరారు.వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఫౌండేషన్ సభ్యులు గంజ శివ,రవీంద్ర చారి,బోడిగ శ్రీనివాస్ గౌడ్,అరుణ్,యం.డి అనాస్,బొల్లం మధు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలుగా

## శామకుర చిత్రలేఖ మధు

జూలై 24 మన సాక్షి గొంతుక ఆత్మకూరు మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలు గా నియమకం అయ్యారు.ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని విడుదల చేశారు.మంగళవారం చౌటుప్పల్ లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతు జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు.బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కి,బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర కి,బిజేపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ కి,జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో బిజేపి,మహిళ మోర్చ బలోపితానికి కృషి చేస్తానని అన్నారు.







## మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన నూకల బాల్ రెడ్డి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన నల్లనాగుల శ్వేత వెంకట చారి దంపతులను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా జంగిటి విద్యనాథ్, మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, వేముల వెంకట్ గౌడ్, ఎద్దు హరీష్ ,పిన్నింటి బాపురెడ్డి, శ్రీనివాస్, జంగిటి సిద్ధులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నల్ల నాగుల శ్వేత వెంకట చారి దంపతులను మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, సిద్దులగుట్ట దేవస్థానం డైరెక్టర్ ఆరేళ్ల భాస్కర్, లు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి బచ్చన్నపేట మండల నికి చెందిన నల్ల నాగుల శ్వేత వెంకట చారి కి మార్కెట్ చైర్మన్ ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయమని వారికి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు,అల్వాల ఎల్లయ్య, దాసరి శ్రీనివాస్ రెడ్డి చిలుక ప్రవీణ్ పాల్గొన్నారు.




## జవహర్ నవోదయ విద్యాలయ 6 వ తరగతి

## ఎంపిక పరీక్ష కు దరఖాస్తులకు ఆహ్వానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(జూలై,24):

జవహర్ నవోదయ విద్యాలయలో 6 వ తరగతి ఎంపిక పరీక్ష కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతికి దరఖాస్తులను వరంగల్ జిల్లా (తెలంగాణ),మామునూర్ లోని జవహర్ నవోదయ విద్యాలయ, పిన్ కోడ్ 506166 చిరునామా కు అందేలా ఆన్ లైన్ ద్వారా పంపించాలన్నారు.విద్యార్థులు 01.05.2013 నుండి 31.07.2015 మధ్య జన్మించి ఉండాలని,24.07.2024 నుండి 16.09.2024 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని 6 వ తరగతి అర్హత పరీక్ష 18.01.2025 న నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబిఎస్ఇ మాధ్యమంలో ఎన్.సిఇఆర్టి సిలబస్ తో ఇంగ్లీష్,హిందీ లో 6 వ తరగతి నుండి ఇంటర్ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు.5వ తరగతి చదివిన గ్రామీణ విద్యార్థులకు

75 శాతం,పట్టణ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు.అంతేగాక ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగ విద్యార్థులు,బాలికల కోసం రిజర్వేషన్లు ఉంటాయన్నారు. 2025-26 విద్యా సంవత్సరం లో అర్హత గల అభ్యర్థులందరూ 6 వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష కొరకు ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ 16.09.2024 గా పేర్కొన్నారు.ఇతర వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జెఎన్విపరంగల్.జిఓవి.ఇన్ ద్వారాగాని ఆన్‌లైన్ లింక్ నవోదయ.జిఒవి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని,ఇతర వివరాలకు ఫోన్ (0870) 2556373 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

## నెల్లుట్ల లో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



మన సాక్షి గొంతుక/లింఘాల ఘనపురం :

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో యంగ్ అండ్ డైనమిక్ లీడర్,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను బారాస నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల మైసయ్య,నల్ల లక్ష్మయ్య,వంగ సతీష్,లింగమూర్తి,రావుల మల్లికార్జున్,నల్ల స్వామి,సుధాకర్, నల్ల కుమార్,ఎద్దునూరి నరేష్, దీకొండ నరేష్,శివరాత్రి సిద్ధులు, గణేష్,నరేష్,మైనార్టీ నాయకులు ఎండి అజాం,ఎండి రియాజ్,ఎండి అంజాద్,ఎండి అక్బర్,ఎండి ఇమ్రాన్,యువ నాయకులు గొంగళ్ల రాజు,నల్ల విజయ్,దామరూపుల దశరథ, దేవర ప్రశాంత్,చిటూరి అమృత్,లక్ష్మణ్,అనిల్,శివ కరుణాకర్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై ఉన్న కేసులు వెంటనే ఎత్తివేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రత్యేక జిల్లా కొరకు పోరాడిన ఉద్యమకారులపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి 8 సం.లుగా కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, ఉద్యమకారులపై ఉన్న అన్ని కేసులు వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఉద్యమకారుల పక్షాన ఉడుగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కోర్టుకి హాజరైన జనగామ జిల్లా ఉద్యమకారులలో మంగళంపల్లి రాజు,మంతెన మని,తిప్పారపు విజయ్,యం.డి మాజిద్,పిట్టల సురేష్,తీగల సిద్దూ గౌడ్,గడ్డం కృష్ణ, బండి రాకేష్,కర్రే సతీష్,మునిగే నాగరాజు తదితరులు ఉన్నారు.

## 'నారాయణ' లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు మమేకమవ్వాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా అన్నారు.జనగామలోని నారాయణ పాఠశాలలో డీజీఎం రిజ్వానా ఆధ్వర్యంలో చిన్నారులు,తల్లిదండ్రులకు ఏకరూప దుస్తుల ప్రదర్శన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతోనే కాకుండా తల్లిదండ్రులతో కూడా చిన్నారులు మమేకమయ్యేలా చూడాలన్నారు.ఏకరూప దుస్తులతో తాము తల్లిదండ్రులు సమానమనే భావన చిన్నారుల్లో కలుగుతుందన్నారు.దీంతో వారు చదువుల్లోను,సమాజంలోనూ చురుకుగా ప్రవర్తిస్తారన్నారు.ఈ మహా యజ్ఞంలో తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ఉమ్మడి బాధ్యత ఉంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హానా,ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలేఖ,ఏఓ నరసింహాచారి,ఉపాధ్యాయులు అనిత,మమత, స్వాతి పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా

## పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



బారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ పట్టణం రైల్వే స్టేషన్ దగ్గర గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సౌడ మహేష్,సుల్తాన్ గోవింద్ రెడ్డి,ఫయాజ్,వడ్లకొండ శివ,సుంగర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బదిలీలు సహజం,జ్ఞాపకాలు పదిలం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ,పనిచేసిన కాలంలో విద్యార్థుల మదిలో మన జ్ఞాపకాలు పదిలంగా వుంటాయని అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ యాష్మిన్ సుల్తాన అన్నారు.బుధవారం ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు ,ఆహ్వాన అభినందన సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన యాష్మిన్ సుల్తాన మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బుద్ధులు నేర్పి బదిలీలలో వేరేపాఠశాలలకు వెళ్లిన వారికి అభినందనలు,బదిలీలలో ఈ పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం గా బదిలీలలో వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింహులు,బాల రాజు,మారుతి ప్రసాద్ నీరజ,లింగా రెడ్డి ,శ్రీవేణి ,రాములు,భవాని , ఆరిఫ్ లకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు.అలాగే నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు కరుణ,చంద్రశేఖర్ రావు,రమేష్,లింగం,చంద్రకళ,నిర్మల ,లలిత,విజయ్ కుమార్,ఉపేందర్ రెడ్డి తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో భూపతి ,నరేందర్,శేషుకుమార్ ,లక్ష్మీ ,ఉమాదేవి,తహెరా జహాన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటేనే జీవన మనుగడ .వి. నరేందర్ రెడ్డి .

మన సాక్షి గొంతుక ప్రతినిద్/ సుల్తానాబాద్





నిత్యం మనం పోషకాలతో ఉన్న ఆహారం తీసుకుంటేనే జీవన మనుగడ కొనసాగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్, అన్ హెల్తీఫుడ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వందేళ్లు జీవించారని ఈ కాలంలో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ఆయుషు తగ్గిపోతుందన్నారు. ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం తప్పదన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు అన్ హెల్తి ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతో విద్యార్థుల్లో చైతన్యం వెల్లి విరుస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారంతో ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా జంక్ ఫుడ్ లకు అలవాటు పడుతూ తమ ఆరోగ్యాలను కాపాడుకోలేక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థులు చిన్నతనంలోనే కళ్లద్దాలను వాడుతున్నారని, ఉబకాయంతో ఎంతోమంది విద్యార్థులు బాధపడుతున్న సంఘటనలు రోజురోజుకు పెరిగి పోతున్నారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం విషయంలో ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులకు రోజూ అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను అందించాలని కుర్కురేలు ఐస్ క్రీములు, చాక్లెట్లతో పాటు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు వివిధ వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# బౌ..... బౌ....బాబోయ్ కుక్కలు .

**కుక్కల బెడదతో ఇబ్బంది పడుతున్న జనగామ ప్రజలు**

**నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు విజ్ఞప్తి**

**ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినా ప్రయోజనం లేదు**

**హమ్ సాత్ ఫౌండేషన్ అధ్యక్షుడు యాకూబ్ పాషా**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనగామ పట్టణంలో రోజు రోజుకు కుక్కల బెడద ఎక్కువైందని దాంతో పట్టణ ప్రజలు బయటకు వెళ్ళాలంటే జంకుతున్నారని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకోవాలని హమ్ సాత్ ఫౌండేషన్ అధ్యక్షుడు యాకూబ్ పాషా అన్నారు.పదుల సంఖ్యలో కుక్కలు రోడ్లపైకి వచ్చి అటువైపుగా వెళ్లే వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు.పట్టణములోని ప్రతి వార్డులో దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు.రాత్రి వేళలో వాహనదారులు బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారని గతంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అయినా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.పాదాచారులు ఈ కుక్కల బెడదతో ఇబ్బందులకు గురవుతున్నారు.కావున తక్షణమే సంబంధిత అధికారులు తగిన చర్య తీసుకోవాలని జనగామ సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా తెలిపారు.

# అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**ఏబీవిపి జనగామ శాఖ**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు తీసుకుంటున్న ఓ ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఏబివిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి అన్నారు.జనగాం పట్టణంలోని హైద్రాబాద్ రోడ్ పక్కన ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి 50 నుండి 65 వేల వరకు పీజులు వసూలు చేస్తున్నారన్నారు.ఎల్.కె.జి,యూ.కె.జి చదువుతున్న విద్యార్థులు నుండి కూడా అధిక మొత్తంలో పీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు.మరియు హాస్టల్స్ ను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ వేల రూపాయలు హాస్టల్ ఫీజులు వసూలు చేస్తు కనీసం వసతులు కల్పించకుండా,పౌష్టిక ఆహారం పెట్టకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.విజిటింగ్ సమయంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ,హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల చెయ్యి చేసుకున్నారని ఆరోపించారు.కావునా దయచేసి అధికారులు పాఠశాల యాజమాన్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డీఈవో కి ఏబివిపి విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు.ఈయొక్క కార్యక్రమం లో నాయకులు గుంటుపల్లి కార్తీక్,మహేందర్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి వై.జయంతి సఖి కేంద్రం పరిసర ప్రాంతంలో ఒక్కొక్కరు పది మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత ను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర%శీ% సిబ్బంది పాల్గొన్నారు.

# పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**కేటీఆర్ పుట్టినరోజు సంధర్భంగా 1000 మంది మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ**

**ఓట్ల కోసం,మెప్పు కోసం కాదు మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యం**

**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగాలఘనపురం మండలానికి చెందిన 1000 మంది కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టుమెషిన్లు పంపిణి చేసిన అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఓట్ల కోసం,మెప్పు కోసం చేసింది కాదు,మహిళల ఆర్థికాభివృద్ధి,ఆర్థిక ప్రగతి లక్ష్యంగా ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ చేయడం



జరిగిందన్నారు.ఇది ఇంతటితో ఆగకుండా మరికొంత మంది మహిళలకు కూడా సహాయం చేయాలన్న మండల మహిళలకు తోడ్పాటు అందిస్తామన్నారు.అలాగే నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలతో పాటు,పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే వారికి ఉచిత శిక్షణ కూడా ఇవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,మాజీ వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ వాసుదేవరెడ్డి,లింఘాల ఘనపురం మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ,మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(జులై 24):



ప్రస్తుత డిజిటల్ యుగంలోను వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.బుధవారం జనగామ కలెక్టరేట్ ప్రాంగణంలో సీనియర్ రిపోర్టర్ పి.జితేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా వర్కింగ్ జర్నలిస్టులకు అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికి పాలకుల నిర్లక్ష్యంతోనే సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ఎప్పుడు పరిష్కారం చేస్తారో..? పాలకులు చెప్పాలని విలేకర్లు ప్రశ్నించారు.మీడియా రంగంలో ఆయా విభాగాల వద్ద ఉన్న తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించకుండా కుంటి సాకులతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొందరి పెట్టుబడి దారుల అడుగులకు మడుగులు వత్తే వారి మాటలను వింటూ కొందరు వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే పని చేయడం దారుణమని అందరికి న్యాయం చేసే విధంగా ఆయా విభాగాల బాద్యులు పని చేయాలని డిమాండ్ చేశారు.జనగామ జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో విలేకర్లు బి.అశోక్, జి.కృష్ణ,వీరస్వామి,జి.దాసు, జె.ఉపేందర్,ఇ.ఓంకార్, సిహెచ్.నవీన్ చారి,గుండా రాజు,జి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.